క్లుప్తంగా

నేడు మండల సమావేశం

సత్యవేడు: మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ వి.ప్రతిమ అధ్యక్షతన మంగళవారం ఉదయం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి హాజరవుతారన్నారు.

రోడ్డుపై మట్టిని తొలగించండి

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కేటీ రోడ్డు పక్కన గ్యాస్ పైపులైన్ కోసం తవ్వుతున్న మట్టిని తొలగించి, పైపులైన్ గుంతలను పని అయిన వెంటనే పూడ్చాలని ఎస్ఐ వెంకట నరసింహం తెలిపారు. ఆయన సోమవారం కేటీ రోడ్డు పక్కన వేస్తున్న గ్యాస్ పైపులైన్ గుంతలను, రోడ్డుపై ఉన్న మట్టిని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్యాస్ పైపులైన్ కోసం తవ్వుతున్న గుంతల మట్టిని రోడ్డుపై వేయడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. గ్యాస్‌పైపులైన్ వేసిన వెంటనే గుంతలను పూడ్చాలని, రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించాలన్నారు.

పల్లికొండేశ్వర స్వామి సేవలో కలెక్టర్


చిత్రపటం అందజేస్తున్న అర్చకులు కార్తికేశన్

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లెలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పళ్లికొండేశ్వర స్వామిని సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దర్శించుకున్నారు. వారికి ఆలయ కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్రారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రదోష మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందించి స్వామి వారి చిత్ర పటం అందించారు. ఆయన వెంట సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ రెడ్డి, ఎస్ఐ ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న సేవలో జిల్లా కలెక్టర్

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారి నాగరాజు సాదరంగా ఆహ్వానం పలికి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. కల్యాణ వెంకటేశ్వరస్వామికి, పద్మావతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలకు అర్చకులు ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట తహసీల్దార్ శంకర్, ఎంపీడీఓ కృష్ణమూర్తి ఉన్నారు.

శేష వాహనంపై పరాశరేశ్వరస్వామి



నారాయణవనం: టీటీడీ అనుబంధ చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి శేషవాహనాన్ని ఉత్సవర్లు అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయాన్ని తెరచిన అర్చకులు నిత్యపూజా కార్యక్రమాలను పూర్తి చేశారు. పరివార దేవతలకు నిత్య కైంకర్యాలను పూర్తి చేసి నైవేద్యం సమర్పించారు. చంపకవల్లీ సమేత పరాశరేశ్వర స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించి దూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం కై ంకర్యాల అనంతరం స్వామివారు శేష వాహనాన్ని అధిరోహించారు. సర్కారు హారతి అందుకున్న దేవేరులు గ్రామోత్సవంలో భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. కార్యక్రమాలను స్థానిక ఆలయాల ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్ తదితరులు పర్యవేక్షించారు. స్వామివారు మంగళవారం రాత్రి నంది వాహనంపై దర్శనం ఇవ్వనున్నారు.

భూమిపై కౌలు రైతులకు హక్కులు ఉండవు

సత్యవేడు: కౌలు రైతులు పొందే పంట సాగు హక్కు పత్రాల్లో(సీసీఆర్‌సీ) భూమిపై ఎటువంటి హక్కులు ఉండవని, భూ యజమానులు ఆందోళన చెందాల్సిన పనిలేదని తహసీల్దార్ రామాంజనేయులు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో వీఆర్‌ఓలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి భూ యజమాని కూడా కౌలు రైతులకు వారు సాగు చేస్తునటువంటి భూమికి సాగుదారు హక్కు పత్రం ఇవ్వాలని తహసీల్దారు కోరారు. కౌలు రైతులు ఈ రుణ అర్హత కార్డు ద్వారా పంట రుణం, విత్తనాలు సబ్సిడీ, పంట నష్టపరిహారం, పంట బీమా మాత్రమే పొందగలుగుతారని చెప్పారు. భూమిపై కౌలు రైతులకు ఎటువంటి స్వాధీన హక్కుగానీ, ఇతర హక్కులు పొందలేరని స్పష్టం చేశారు. భూమిపై సర్వ హక్కులు యజమానికే ఉంటాయన్నారు. కౌలురైతులు కార్డు పొందేందుకు దరఖాస్తు చేసుకుని పంట సాగు హక్కు పత్రం పొందాలన్నారు. ఈఏడీఏ మాట్లాడుతూ మండలంలో 130 మందికి తగ్గకుండా కౌలు రైతులకుస సాగు పత్రాలు అందజేయాలని సూచించారు. 11 నెలలు మాత్రమే ఈ కార్డు చెల్లు బాటు అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మురళి, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

మహానేతకు మరణం లేదు

- వాడవాడలా వైఎస్సార్‌కు నివాళి
- కేక్ కటింగ్‌లు
- రేణిగుంటలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం


శ్రీకాళహస్తి: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


రేణిగుంట: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు


శ్రీకాళహస్తి రూరల్: నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


ఏర్పేడు: నివాళులర్పిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, నాయకులు


ఏర్పేడు: అంజిమేడులో..

- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: మహానేత వైఎస్సార్ మరణించినా ఆయన ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని, ఆయనకు మరణం లేదని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి తుదిశ్వాస వరకు ప్రజల కోసమే పనిచేసిన గొప్ప మనిషి అన్నారు. రాజన్న సంక్షేమ పథకాలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, పేదలు నాడు సుఖసంతోషాలతో జీవించారన్నారు. తండ్రి బాటలో జగనన్న ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజలు, అక్క చెల్లెమ్మల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నాడన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నేడు మీరు గెలిస్తే రేపు మేము గెలుస్తామన్నారు. ఎవరైనా ప్రజల ఇచ్చిన బాధ్యతను గుర్తు పెట్టుకుని పనిచేయాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ విగ్రహాలను టీడీపీ వారు ధ్వంసం చేస్తున్నారని, ఆయనది ధ్వంసం చేస్తే చెరిగిపోయే రూపం కాదన్నారు. శ్రీకాళహస్తిలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు తాను ఎప్పుడూ అండగా ఉంటాని చెప్పారు. వాసునాయుడు, వ య్యాల కృష్ణారెడ్డి, పగడాల రాజు, గోరా, ఫజల్, కంఠా ఉదయ్, పఠాన్ ఫరీద్, శరవణ, గరికపాటి చంద్ర, ప్రభాకర్‌రెడ్డి, సురేష్, మున్నా, జయశ్యామ్, పంతులు, మధురెడ్డి, గంగిరెడ్డి, పసల సుమతి, సునీతాసింగ్, షర్మిల ఠాగూర్, జయశ్రీ, హరి, భారతి, లక్ష్మీదేవి, హరినాయుడు, యుగంధర్‌రెడ్డి, పసల కృష్ణయ్య, గురునాగరాజు, శంకర్, ఆరీఫ్, శివకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

శ్రీకాళహస్తి రూరల్: రూరల్ మండలంలోని పోలి పంచాయతీ వంపల్లి సర్కిల్‌లో సోమవారం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి మండల నాయకులు కలవగుంట శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య నాయుడు, శంకర్‌రెడ్డి, నాగరాజు రెడ్డి, పోలి గుణ, వెంకట్ రెడ్డి, హరిబాబు రాయల్, భూషణం యాదవ్, నరేష్, తిరుపాల్ నాయుడు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు వైఎస్సార్

రేణిగుంట: పేదల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేసినా ఆపద్బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్ ఆధ్వర్యంలో రేణిగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు టి.సంధ్యారాణి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పన్నీరు కాల్వ శ్రీధర్‌రెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పేరూరు పురుషోత్తంరెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, శంకర్‌రెడ్డి, రహీం, యోగేశ్వరరెడ్డి, సర్పంచులు మునిశేఖర్‌రెడ్డి, ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు కిరణ్, కన్నయ్య, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, జాన్‌బాబు, గిరిరెడ్డి, వెంకటయ్య, రఫీ ఉల్లా, ప్రకాష్, నాగరాజు, రమణ, ఇరానీ ఖాదర్, షబ్బీర్ అహ్మద్, కృష్ణమూర్తి, తహసీనా తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు: మండలంలోని వాడవాడలా సోమవారం దివంగనేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏర్పేడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, వైస్ ఎంపీపీ జమళ్ల శ్రీనివాసులు, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు తాళ్లపాక నాగార్జునరెడ్డి, అంజిమేడులో సర్పంచ్ మోహన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, పాతవీరాపురంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కోదండరామిరెడ్డి, హరిదాసురెడ్డి, ఎండీ పుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ, వికృతమాలలో ఐతేపల్లి గురునాథం, డిల్లీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజ్యలక్ష్మి, మునిరామయ్య, నాయకులు రాజులపాళెం రమేష్, చెంగల్‌రాయులు, సయ్యద్ కరీముల్లా, సుధా, మల్లికార్జున్, జమున, మోహన్‌రెడ్డి, వెంకట నారాయణరెడ్డి, గున్నయ్య, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఏర్పేడు: పాతవీరాపురంలో..


ఏర్పేడు:ఎండీపుత్తూరులో..


ఏర్పేడు: వికృతమాలలో..

తెలుగు గడ్డపై వైఎస్సార్ పేరు సుస్థిరం

- దివంగత ముఖ్యమంత్రికి నివాళి
- విరివిగా సేవా కార్యక్రమాలు
- ఘనంగా జయంతి వేడుకలు



సత్యవేడు: పేదలకు అన్నదానం చేస్తున్న నూకతోటి రాజేష్, పార్టీ నాయకులు, బుచ్చినాయుడుకండ్రిగ: వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాజేష్

వరదయ్యపాళెం: తెలుగు ప్రజల మనసులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సుస్థిరస్థానం సంపాదించుకున్నారని సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నూకతోటి రాజేష్ అన్నారు. మండల కేంద్రంలోని పంచాయతీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వైఎస్సార్ విగ్రహం వద్ద సోమవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నూకతోటి రాజేష్ పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. కేక్ కత్తిరించి స్థానికులకు పంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్య మంత్రిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకుడు భాను ప్రకాష్ రెడ్డి, పార్టి నేతలు దామోధర్ రెడ్డి, చిన్న, హరిబాబు, బొప్పన్న, తిలక్, బందిలి సురేష్, వినోద్ యాదవ్, పాల సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

అందరివాడు వైఎస్సార్

సత్యవేడు: దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తన రాజకీయ జీవితంలో అందరి వాడు అనిపించుకున్నారని నూకతోటి రాజేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్ కట్‌చేసిన పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. మండల కన్వీనర్ కే.సుశీల్‌కుమార్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కేవీ.నిరంజన్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్‌లు ఏవీఎం బాలాజీ రెడ్డి, ఏవీఎం మునిశేఖర్‌రెడ్డి(బుజ్జిరెడ్డి), ఆనందరెడ్డి, మహిళా కార్యదర్శి మస్తాని, పార్టీ నాయకులు బెల్లు రమేష్, రవిరెడ్డి, యుగంధర్, శరవణన్, బాలయ్య రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోవిందస్వామి, రాబర్టు, రూబెన్, మాణిక్యం, కృష్ణయ్య, సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌కు నివాళి

నారాయణవనం: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వైఎస్సార్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కొండలచెరువులో నాయకులు 300 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు అన్నాదొరై, కిరణ్, వైస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచ్‌లు సాయిరవి, సుబ్రమణ్యంరెడ్డి, తుంబూరు నాగూరు, తిరువట్యం నాగూరు, నాయకులు దొరైరాజ్, రాజారెడ్డి, మార్కండేయరెడ్డి, హేమచంద్రారెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, తిరువేంగడం, గురుస్వామి, శరవణరెడ్డి, సారకాయలు రెడ్డి పళణిరెడ్డి, గోపి, కుమార్ అర్జున్‌రెడ్డి, కన్నెప్ప, వెంకటేష్, నతరాజరెడ్డి, దొరస్వామిరెడ్డి, వేలురెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా జయంతి వేడుకలు

నాగలాపురం: పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి నూకతోటి రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు అపరంజిరాజు, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిన్నదొరై సుధా, సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, మహేష్ రెడ్డి, మోహన్ మొదలియార్, ఉదయ్ కుమార్ రెడ్డి, దేశప్పన్, జాయిస్‌దానివేలు మహేంద్రన్, ఏలుమలై పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు చలపతిరాజు ఆధ్వర్యంలో పిచ్చాటూరు బైపాస్ రోడ్డు వద్ద ఉన్న మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, గజమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేశారు. సర్పంచ్ రోసిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, హరిచంద్రరెడ్డి, నేతలు రమేష్ రాజు, కిరణ్ కుమార్, సూరిబాబురెడ్డి పాల్గొన్నారు.

పేదల దేవుడు వైఎస్సార్

బుచ్చినాయుడు కండ్రిగ: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల దేవుడని నూకతోటిరాజేష్ అన్నారు. ఆయన నాయకులతో కలసి మండల కేంద్రంలోని విగ్రహానికి పాలాభి షేకం చేసి, పూలమాల వేసి, నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ప్రభుత్వాస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. నియోజక వర్గ జేసీఎస్ కన్వీనరు వేలూరు రాకేష్, భానుప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్ర ధాన కార్యదర్శులు జొన్నలగోపాల్‌రెడ్డి, రవిరెడ్డి, మణినాయుడు, గురునాథం, సాయినాయుడు, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, గెడితొట్టిగురవయ్య, ప్రసాద్‌పాల్, జ్ఞానకుమార్, ఇమామ్‌బాషా, కోటేశ్వరరావు, దేవదాసురెడ్డి, హేమంత్, ధర్మయ్య, వెంకటాద్రి, వేంకటేష్, శివ, ప్రసాద్ పాల్గొన్నారు.



నారాయణవనం : కొండలచెరువులో అన్నదానం చేస్తున్న పార్టీ శ్రేణులు, నాగలాపురం : వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద కేకు కట్ చేస్తున్న నాయకులు

కైలాసనాథునికి వెండి ఆభరణాలు


ఆభరణాల ఊరేగింపులో ఆదిమూలం, దాతలు

నారాయణవనం: మండలంలోని కై లాసనాథునికి తిరుపతికి చెందిన భక్తులు రూ.12 లక్షల విలువైన వెండి ఆభరణాలను అందజేశారు. ఆలయంలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో దాతలు ఆభరణాలను ఆలయ అర్చకులకు అందజేశారు. తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, డాక్టర్ మునిశేఖర్, వెంకట్, నాగేశ్వర్ రెడ్డి, సాయి గీత, సుగుణాకర్ రెడ్డి, మల్లీశ్వరి కైలాసనాథునికి వెండి నాగాభరణం, వెండి త్రిశూలం, వెండి అభిషేక పాత్రలను అందించారు. వీరు మేళతాళాలతో ఆభరణాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువెళ్లి అర్చకులకు అందజేశారు. అర్చకులు కై లాసనాథునికి, కామాక్షాంబిక అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి, ఆభరణాలను అలంకరించారు. ఆలయ ఈవో కృష్ణనాయక్, మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, అర్చకులు మహేంద్రశర్మ పాల్గొన్నారు.

టీడీపీ కక్షసాధింపులు మానుకోవాలి


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని టీడీపీ నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ జేసీఎస్ కన్వీనరు వేలూరురాకేష్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు మణినాయుడు, జొన్నల గోపాల్‌రెడ్డి, గురునాథం, వైస్ ఎంపీపీ మునికృష్ణారెడ్డి హెచ్చరించారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. మండలంలో గతంలో రాజకీయ నాయకుల మధ్య స్నేహ పూరిత వాతావరణం ఉండేదని, ఇప్పుడు టీడీపీ నాయకులు పనిగట్టుకుని దాడులు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామని, టీడీపీ నాయకులు సైతం లబ్ధి పొందారని, టీడీపీ సానుభూతి పరులను ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులని ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్స్, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆశా కార్యకర్తలపై టీడీపీ నాయకులు కక్ష్య సాధించటం దారుణమని తెలిపారు. 8 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులని తొలగించటం సమంజసం కాదన్నారు. కక్ష సాధింపులను మానుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి, అభివృద్ధి పనులపై దృష్టి సారించి ప్రజల మన్ననలను పొందాలని టీడీపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయినాయుడు, గెడితోటి గురవయ్య, జ్ఞానకుమార్, భాస్కర్‌రెడ్డి, జయచంద్ర నాయుడు, కోటేశ్వరరావు, ధర్మయ్య, ప్రసాద్‌పాల్, ప్రసాద్, కిరణ్, వెంకటేష్, కత్తిశివ పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హెల్మెట్ వాడకంపై సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనచోదకుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఇక ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు.

స్పర్శలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలి


మాట్లాడుతున్న డాక్టర్ కిరణ్‌కుమార్

శ్రీకాళహస్తి: స్పర్శ, నొప్పిలేని మచ్చలుంటే వైద్యులను సంప్రదించాలని డిప్యూటీ డీఎంఓ కిరణ్‌కుమార్ రెడ్డి సూచించారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కుష్టు, క్షయ, సీజన్ వ్యాధులపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంపై స్పర్శ, నొప్పి లేని పుండ్లు ఉంటే కుష్టువ్యాధిగా అనుమానించాలన్నారు. నిర్ధారణ కోసం సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులను సంప్రదించాలని తెలిపారు. అక్కడ ఉచితంగా మందులను అందజేస్తారన్నారు. అలాగే క్షయ, సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్‌రెడ్డి, శ్రవంతి, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విధానం అవలంబించండి


రైతులకు రుణాల పత్రాలు అందజేస్తున్న రాముకుమార్, బాలాజీరెడ్డి

ఏర్పేడు: రైతులు సంప్రదాయ వ్యవసాయ విధానాన్ని వీడనాడి, సాంకేతిక విధానాన్ని అవలంబించాలని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త రాముకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పాపానాయుడుపేట రాస్ కార్యాలయంలో రైతు సంఘాల రుణమేళా, వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాణిజ్య పంటల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా మరింత అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. 30 ఏళ్లుగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం రైతులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 34 గ్రామాలకు చెందిన 113 మంది రైతు సంఘాల సభ్యులకు రూ.62.80 లక్షలను రుణాలుగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో సాగు ఖర్చు తగ్గించుకుని, ఆదాయం పెంచుకోవడానికి అవసరమైన లో దుక్కులు, భూసార పరీక్ష అధారిత ఎరువుల యాజమాన్యం, అధిక దిగుబడులు ఇచ్చే రకాల సాగు, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర వ్యవసాయ విధానం, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ అధికారి బాలాజీరెడ్డి, రాస్ సిబ్బంది వెంకట్‌కుమార్, మునీంద్ర, మునిపార్థసారథి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల్లో ఇరుక్కుపోయిన లారీ


యానాదివెట్టు వద్ద ఇరుక్కుపోయిన కంటైనర్

వరదయ్యపాళెం: మండలంలోని సత్యవేడు–వరదయ్యపాళెం ప్రధాన మార్గంలోని యానాదివెట్టు గ్రామం వద్ద కొద్దిరోజుల క్రితం ఏర్పడిన గుంతల్లో కంటైనర్ లారీ ఇరుక్కుపోయింది. ప్రధాన రహదారిపై భారీ వాహనం ఇరుక్కుపోవడంతో రోడ్డుకు ఇరువైపులా సుమారు 3 గంటల పాటు రాకపోకలు స్తంభించాయి. ప్రధానంగా ఆ మార్గంలో అపోలో, హీరో, అపాచీ, ఇతర పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందిపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రతాప్ సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో రెండు జేసీబీల ద్వారా ఇరుక్కుపోయిన భారీ వాహనాన్ని బయటకు లాగారు.

వీఆర్వోల భవనం పునఃప్రారంభం


భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు

ఏర్పేడు: స్థానిక తహసీల్దార్ డి.ఉదయ్‌భాస్కర్‌రాజు చొరవతో తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న వీఆర్వోల తాత్కాలిక భవనానికి పూర్తిస్థాయి మరమ్మతులు చేయించి సోమవారం సాయంత్రం పునః ప్రారంభించారు. తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు కొబ్బరికాయ కొట్టి భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వీఆర్వోల విధి నిర్వహణకు గతంలో ఉన్న ఈ తాత్కాలిక భవనం శిథిలావస్థకు చేరి పైకప్పు, గోడలు నేలకొరిగి వినియోగరహితంగా మారింది. దీంతో వీఆర్వోలు అవస్థలను గమనించిన తహసీల్దార్ సొంత నిధులతో భవనానికి మరమ్మతు చేయించారు. భవనం వినియోగంలోకి తీసుకురావడంతో వీఆర్వోలు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఐ.శ్రావణ్, సంతోష్‌సాయి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస మొదలి, వీఆర్వోలు జైపాల్, వెంకట రమణ, రవి, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.